# ఓరోరి నా మగడా - వయ్యారి నా మగడా

రావులపాడు రేలంగీ సంతలోన ఓ పిల్లా
బొచ్చె పరిగ తెచ్చినానె ఓ పిల్లా
బొచ్చె పరిగ తెచ్చినానె ఓ పిల్లా
ముక్కెయ్యవే ఓ పిల్లా
ముక్కెయ్యవే ఓ పిల్లా

ఓరోరి నా మగడా
వయ్యారి నా మగడా
ఎర్రిబాగుల నా మగడా
ఏబ్రాసి నా మగడా
రెక్కలున్న సేపకీ నా మగడా
ముక్కలుంటాయా నా మగడా
ముక్కలుంటాయా నా మగడా

నరసాపురం పాలకొల్లు ఓ పిల్లా
మారుటేరు సంతలోన ఓ పిల్లా
కోడీపెట్ట తెచ్చినానె ఓ పిల్లా
గుడ్డెయ్యవే పిల్లా
గుడ్డెయ్యవే పిల్లా




PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓరోరి నా మగడా
వయ్యారి నా మగడా
ఎర్రిబాగుల నా మగడా
ఏబ్రాసి నా మగడా
జుట్టున్న కోడికే నా మగడా
గుడ్డుంటదా నా మగడా
గుడ్డుంటదా నా మగడా

భీమవరం ఆకీవీడు ఓ పిల్లా
ఈరవాసరం సంతలోన ఓ పిల్లా
గేదెపెయ్య తెచ్చినానె ఓ పిల్లా
పాలెయ్యవే ఓ పిల్లా
పెరుగెయ్యవే ఓ పిల్లా

ఓరోరి నా మగడా
వయ్యారి నా మగడా
ఎర్రిబాగుల నా మగడా
ఏబ్రాసి నా మగడా
కొమ్ములున్న గేదెకూ నా మగడా
పాలుంటయా నా మగడా
పెరుగుంటదా నా మగడా



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ జానపద పాట మా తాతగారి ఊరు బందరులో ప్రసిద్ధి చెందింది.

Keywords: OrOri nA magaDA pATa, machilIpaTnam jAnapada pATalu, krishNA jillA jAnapada sAhityam, bandaru, rAvulapADu



PDF created with pdfFactory trial version www.pdffactory.com